## హైదరాబాద్ జిల్లా నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

| నియోజకవర్గం | పోలింగ్‌స్టేషన్లు | పురుషులు | మహిళలు | థర్డ్ జెండర్ | మొత్తం ఓటర్లు |
|---|---|---|---|---|---|
| ముషీరాబాద్ | 274 | 155168 | 146607 | 13 | 301788 |
| మలక్‌పేట | 300 | 16088 | 156972 | 14 | 317866 |
| అంబర్‌పేట | 236 | 140206 | 136883 | 14 | 277103 |
| ఖైరతాబాద్ | 245 | 153968 | 142011 | 35 | 296014 |
| జూబ్లీహిల్స్ | 329 | 202308 | 182937 | 20 | 385265 |
| సనత్‌నగర్ | 229 | 129326 | 119688 | 8 | 249022 |
| నాంపల్లి | 277 | 171262 | 161492 | 10 | 332764 |
| కార్వాన్ | 311 | 184418 | 175004 | 9 | 359431 |
| గోషామహల్ | 235 | 141349 | 129245 | 29 | 270623 |
| చార్మినార్ | 198 | 118272 | 107815 | 30 | 226117 |
| చాంద్రాయణగుట్ట | 305 | 168945 | 168838 | 32 | 337815 |
| యాకత్‌పుర | 332 | 179151 | 173946 | 31 | 353128 |
| బహదూర్‌పుర | 263 | 159630 | 156987 | 49 | 316666 |
| సికింద్రాబాద్ | 220 | 131776 | 130716 | 25 | 262517 |
| కంటోన్మెంట్ | 232 | 125964 | 124761 | 8 | 250733 |
| మొత్తం | 3986 | 2322623 | 2213902 | 327 | 4536852 |

## రంగారెడ్డి జిల్లా నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

| నియోజకవర్గం | పోలింగ్‌స్టేషన్లు | పురుషులు | మహిళలు | థర్డ్ జెండర్ | మొత్తం ఓటర్లు |
|---|---|---|---|---|---|
| ఇబ్రహీంపట్నం | 319 | 1,65,760 | 16,786 | 37 | 327583 |
| ఎల్బీ నగర్ | 570 | 3,09,557 | 2,84,024 | 131 | 593712 |
| మహేశ్వరం | 511 | 2,81,203 | 2,65,307 | 67 | 546577 |
| రాజేంద్రనగర్ | 535 | 3,02,995 | 2,78,898 | 44 | 581937 |
| శేరిలింగంపల్లి | 622 | 3,88,563 | 3,43,875 | 149 | 732587 |
| చేవెళ్ల | 298 | 1,32,631 | 1,29,370 | 04 | 262005 |
| కల్వకుర్తి | 262 | 1,22,693 | 1,19,062 | 07 | 241762 |
| షాద్ నగర్ | 252 | 1,19,045 | 1,17,278 | 15 | 236338 |
| మొత్తం | 3,369 | 18,22,447 | 16,99,600 | 454 | 3522501 |

## మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

| నియోజకవర్గం | పోలింగ్‌స్టేషన్లు | పురుషులు | మహిళలు | థర్డ్ జెండర్ | మొత్తం ఓటర్లు |
|---|---|---|---|---|---|
| మేడ్చల్ | 580 | 328222 | 309568 | 48 | 637838 |
| మల్కాజిగిరి | 411 | 246731 | 242242 | 11 | 488984 |
| కుత్బుల్లాపూర్ | 582 | 366660 | 332223 | 159 | 699042 |
| కూకట్‌పల్లి | 417 | 242800 | 220884 | 123 | 463807 |
| ఉప్పల్ | 407 | 275216 | 254140 | 40 | 529396 |
| మొత్తం | 2397 | 1459629 | 1359057 | 381 | 2819067 |

## పటాన్‌చెరువు నియోజకవర్గం ఓటర్ల వివరాలు

| పటాన్‌చెరువు | పురుషులు | మహిళలు | థర్డ్ జెండర్ | మొత్తం ఓటర్లు |
|---|---|---|---|---|
| భారతీనగర్ (డివిజన్) | 18,012 | 16,722 | 05 | 34,739 |
| పటాన్‌చెరువు | 22,582 | 20,733 | 03 | 43,318 |
| మొత్తం | 40594 | 37,455 | 08 | 78,057 |

| | పోలింగ్‌స్టేషన్లు | పురుషులు | మహిళలు | థర్డ్ జెండర్ | మొత్తం ఓటర్లు |
|---|---|---|---|---|---|
| మొత్తం | 9,752 | 55,22,446 | 54,32,861 | 1170 | 1,09,56,477 |

# ఓటేద్దాం రండి..

## నేడే పోలింగ్



- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్
- 29 నియోజకవర్గాల్లో.. 1,09,56,477 మంది ఓటర్లు
- మహిళలు 54,32,861, పురుషులు 55,22,446, థర్డ్ జెండర్స్ 1170
- 9752 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ సజావుగా సాగేలా పటిష్ట బందోబస్తు

సిటీబ్యూరో, మేడ్చల్, రంగారెడ్డి, నవంబర్ 29(నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికలకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పటాన్‌చెరు నియోజకవర్గంతో కలిపి మొత్తం 29 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా 1,09,56,477 మంది ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. ఓటింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగనున్నది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఉండడంతో పాటు అన్ని కేంద్రాల్లోని పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకునేందుకు సెంట్రలైజ్డ్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్లు, జిల్లా ఎన్నికల అధికారి, ఐసీసీసీ పోలీస్ కమిషనర్ కార్యాలయాల్లో స్క్రీన్‌ల ద్వారా పరిస్థితులను వీక్షించే సదుపాయం ఉంటుంది. ముఖ్యంగా మాడల్ పోలింగ్ కేంద్రాలు, మహిళలు, దివ్యాంగులు, యువత సిబ్బందిగా పోలింగ్ కేంద్రాలను నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, మూత్రశాలలు, వెలుతురు, వాలంటీర్లతో పాటు దివ్యాంగులకు ర్యాంప్‌లను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో



### ఎపిక్ కార్డు లేకుంటే 12 కార్డులు

ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు ఐడీ లేకుంటే వేరే ఇతర 12 రకాల ఐడీ కార్డులకు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. ఆధార్ కార్డు, పోస్టాఫీస్, బ్యాంక్ జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, ఆర్‌జీఐ ద్వారా జారీ చేసిన స్మార్ట్‌కార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, ఫొటోతో కూడిన పింఛన్ మంజూరు డాక్యుమెంట్, ఫొటోతో కూడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికార గుర్తింపు పత్రం, దివ్యాంగుల గుర్తింపు కార్డు ఏదైనా ఒకటి వెంట తీసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.



### హైదరాబాద్ జిల్లా పరిధిలో..

హైదరాబాద్ జిల్లా పరిధిలో మొత్తం 15 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా, 312 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. జిల్లా వ్యాప్తంగా 45,36,852 మంది ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. పోలింగ్‌కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 4119 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 20వేల మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటుండగా, బ్యాలెట్ యూనిట్లు 9318, కౌంటింగ్ యూనిట్లు 5132, వీవీ ప్యాట్స్ 5737లను వినియోగిస్తున్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు 4947, పోలింగ్ అధికారులు 9894, మైక్రో అబ్జర్వర్లు 810 ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. 15 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 369 రూట్లలో 369 సెక్టార్లలో సెక్టార్ ఆఫీసర్లు ఉంటారు.

**ఓటర్ల వివరాలు**

| | |
|---|---|
| జిల్లా ఓటర్లు | 45,36,852 |
| పురుషులు | 23,22,623 |
| మహిళలు | 22,13,902 |
| థర్డ్ జెండర్ | 327 |

### మేడ్చల్ జిల్లా పరిధిలో..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలో మొత్తం 5 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా, 2439 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బ్యాలెట్ యూనిట్లు, 6422 కంట్రోల్ యూనిట్లు 3050, వీవీ ప్యాట్లు 3373 వినియోగించనున్నారు. జిల్లాలో 28,19,067 మంది ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఇప్పటికే మౌళిక వసతులు కల్పించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అంగవైకల్యం, అంధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వృద్ధులు, అంధులకు గుర్తించిన కేంద్రాలలో వీల్ చైర్‌లను ఏర్పాటు చేశారు. ఎపిక్ కార్డ్స్ 3,72,758 పంపిణీ చేయగా ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ 90శాతం పంపిణీ చేశారు. దివ్యాంగులకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున జిల్లాలో ఐదు, మహిళలకు ప్రత్యేకంగా నియోజవర్గానికి 5 చొప్పున 25 ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**ఓటర్ల వివరాలు**

| | |
|---|---|
| జిల్లా ఓటర్లు | 28,19,067 |
| పురుషులు | 14,59,629 |
| మహిళలు | 13,59,057 |
| థర్డ్ జెండర్ | 381 |

### రంగారెడ్డి జిల్లా పరిధిలో..

రంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. మొత్తం 8 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా.. 209 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో పోటీపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 35,23,219 మంది ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. ఓటింగ్ కోసం జిల్లా వ్యాప్తంగా 3,453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 15,212 మంది ఎన్నికల సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. 5,483 కంట్రోల్ యూనిట్లు, 9,943 బ్యాలెట్ యూనిట్లు, 5,389 వీవీ ప్యాట్లను ఎన్నికల కోసం వినియోగిస్తున్నారు. 1,541 సమస్యాత్మక కేంద్రాలు ఉండగా 2,990 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్‌ను, మరో 822 కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పటిష్ట నిఘాను ఉంచుతున్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసింది.

**ఓటర్ల వివరాలు**

| | |
|---|---|
| జిల్లా ఓటర్లు | 35,23,219 |
| పురుషులు | 18,22,366 |
| మహిళలు | 16,99,600 |
| థర్డ్ జెండర్ | 1,253 |

### పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు



జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 2439 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశాం. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు 135 ఉన్నాయి. వీటి లింక్‌ను రిటర్నింగ్ అధికారులు, కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాలకు అనుసంధానం చేశాం. ఎన్నికలకు సంబంధించి 369 రూట్ మ్యాప్ ఏర్పాటు చేశాం. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల నియమావళిని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటాం. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయి.

– మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



తెలంగాణ భవన్‌లో జరిగిన దీక్షా దివాస్ రక్తదాన శిబిరంలో మంత్రి కేటీఆర్‌తో కలిసి హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

## తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరం

**హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

కుత్బుల్లాపూర్, నవంబర్ 29 : దీక్షా దివాస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్‌రాజు, రాష్ట్ర మంత్రి కేటీఆర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువకులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టీటా అధ్యక్షుడు సందీప్ మఖ్తల

## ఐటీ ఉద్యోగులూ ఓటేయండి

**టీటా అధ్యక్షుడు సందీప్ మఖ్తల**

సిటీబ్యూరో, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ) : ఐటీ ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని టీటా అధ్యక్షుడు సందీప్ మఖ్తల పిలుపునిచ్చారు. బుధవారం టీటా సంస్థ నాయకులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీ రంగంలో ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగాలు చేస్తున్న వారు దాదాపు 22,68,500మందికి పైగా ఉన్నారని, వారంతా ఓటు హక్కును వినియోగించుకునేల కంపెనీలు ప్రోత్సహించాలని కోరారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి : మంత్రి తలసాని



సిటీబ్యూరో, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ ) : గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన అభివృద్ధిని ఆశీర్వదించాలని హైదరాబాద్ నగర ఓటర్లకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలలో జరుగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఎవరు ఊహించని స్థాయిలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. రోడ్ల విస్తరణ, అభివృద్ధి, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కోసం నూతన రోడ్ల నిర్మాణం, అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్‌ల నిర్మాణం చేపట్టడం జరిగిందని వివరించారు. అదే విధంగా గత ప్రభుత్వాల హయాంలో నిరాదరణకు గురైన పార్కులను కూడా ఎంతో అభివృద్ధి చేసి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తలసాని పేర్కొన్నారు. తాగునీటి సమస్యను కూడా పరిష్కరించినట్లు తెలిపారు. ఇవే కాకుండా వైకుంఠ ధామాల్లో కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. ఇవేకాకుండా శాంతిభద్రతల నిర్వహణ, 24 గంటల విద్యుత్, ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారాన్ని అందిస్తుండటంతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చి ఐటీ సెక్టార్, పరిశ్రమల ఏర్పాటు జరిగిందని, తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో హైదరాబాద్ నగరం అద్భుతమైన నగరంగా రూపుదిద్దుకున్నదని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ నగరం గుర్తింపు పొందిందన్నారు. పెన్షన్‌లు, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలులో సైతం తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. గురువారం జరిగే ఎన్నికలలో అభివృద్ధి, సంక్షేమాన్ని ఆశీర్వదించాలని కోరారు.